మంగళవారం 3 అక్టోబరు 2017

# కౌతవరంలో ₹ 50 లక్షలతో ఎనిమిది రోడ్ల అభివృద్ధి పనులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి చేస్తోందని జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు పేర్కొన్నారు. మండలంలోని కౌతవరంలో ₹ 50 లక్షల వ్యయంతో చేపట్టిన ఎనిమిది సిమెంట్ రహదారుల నిర్మాణ పనులకు సోమవారం ఆయన ప్రారంభ పూజలు నిర్వహించారు. సర్పంచి పడమట సుజాత, నీటిసంఘాధ్యక్షుడు కానూరి సత్యంబాబు, వైస్‌ఎంపీపీ మరీదు నాగలక్ష్మి, తెదేపా నేత మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరి, ఎంపీటీసీ సభ్యుడు యార్లగడ్డ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభ పూజలు చేస్తున్న బాబూరావు, పక్కన సత్యంబాబు, మల్లిపెద్ది తదితరులు

గురువారం 5 అక్టోబరు 2017



# గుడివాడ

## చెత్త నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరంలో చెత్త నుంచి సంపద సృష్టి తయారీ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. మండల కేంద్రమైన గుడ్లవల్లేరులో దీన్ని ఏర్పాటు చేశారు. కౌతవరంలో దీని ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉపాధి పథకం కింద ₹ 4.80 లక్షలు కేటాయించారు. దీంతో గ్రామపంచాయతీ స్థానిక యడ్లకోడు కాల్వ గట్టున ఉన్న ప్రభుత్వ స్థలం 12 సెంట్లను ఎంపిక చేసింది. ముళ్లచెట్లు, పొదలు, అస్తవ్యస్తంగా ఉన్న ఈ



ముళ్లపొదలు తొలగించి, స్థలాన్ని చదును చేస్తున్న జేసీబీ

స్థలాన్ని బుధవారం జేసీబీతో శుభ్రం చేసి స్థలాన్ని చదును చేశారు. పనులను ఉపాధి ఎఫ్‌ఏ ఫణికృష్ణ పర్యవేక్షించారు.



క్రైకాల సొంతరోడ్డుకు జీఎస్బీ తోలకం



నిర్మాణం పూర్తయిన కౌతవరం రహదారి

## ఎట్టకేలకు మొదలైన పనులు

**కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే**

మండలంలోని మేజర్ పంచాయతీల్లో రెండోదైన కౌతవరంలో ₹ 50 లక్షలతో ఎనిమిది ప్రధాన రహదారులను సిమెంట్ రోడ్లుగా మార్చే పనులను మంగళవారం చేపట్టారు. నిధులొచ్చిన రెండేళ్లకు, పనులు ప్రారంభించి నిలిపివేసిన ఎనిమిది నెలల తర్వాత మళ్లీ తుది పనులు చేపట్టారు. ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ కృషితో ఈ నిధులు విడుదలయ్యాయి.

**ఎనిమిది నెలల తర్వాత నిర్మాణం**

మేజర్ పంచాయతీ కావడంతో కౌతవరంలో అంతర్గత రహదారులు, కాలనీలు, ఎస్సీ వాడలు అధికం. జడ్పీ, పంచాయతీ, ఉపాధి నిధులు ఎన్ని వస్తున్నా ఇంకా చాలా రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉంది. దీంతో విషయాన్ని స్థానిక తెదేపా నేతలు గ్రామానికి చెందిన సినీనటుడు కైకాల సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును కలసి తన గ్రామానికి నిధులు ఇవ్వాలని కోరడంతో సమ్మతించారు. గతేడాది ఒకేసారి పంచాయతీ రాజ్‌శాఖ నుంచి నేరుగా ₹ 50 లక్షల నిధులను మంజూరు చేశారు. వివరాలను పంచాయతీ రాజ్ శాఖకు పంపడంతో సాంకేతిక, పరిపాలనామోదం లభించింది. టెండర్లు జనవరిలోనే పూర్తయ్యాయి. తక్కువకు టెండర్లు వేసిన గుత్తేదారుడు పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంతో నెలన్నర ఆలస్యమైంది. జనవరిలో పనులు చేపట్టి అన్ని రహదారులకు జీఎస్బీ మెటీరియల్స్‌ను పరిచారు. ఇక అక్కడితో పనులు నిలిపివేశారు. ఎట్టకేలకు తెదేపా నేతలు అధికారులపై ఒత్తిడి చేయడంతో మంగళవారం నుంచి సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారు. ప్రస్తుతం గ్రంథాలయం ఎదురు వీధిని పనులు పూర్తయ్యాయి. మరో ఏడు సీసీ రహదారులను, ఎస్టీ కాలనీ వంతెనను నిర్మించాల్సి ఉంది.

శనివారం 7 అక్టోబరు 2017

# కైకాలకు సత్కారం



తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శుక్రవారం రాత్రి మహానటి సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో సినీనటుడు కైకాల సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. చిత్రరంగానికి ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఉపసభాపతి బుద్ధప్రసాద్. చిత్రంలో గృహనిర్మాణ సంస్థ అధ్యక్షులు వర్ల రామయ్య, జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, శాసనమండలి మాజీ అధ్యక్షులు చక్రపాణి, సాంస్కృతిక రంగానికి చెందిన పలువురు ప్రముఖులు ఉన్నారు.

9లో

# కఠోర శ్రమతోనే విజయ సాధన

## నటుడు కైకాల సత్యనారాయణ

**సత్యనారాయణపురం (విజయవాడ), న్యూస్‌టుడే** బాల్యంలో తప్పడడుగులు వేస్తూ సరిగ్గా ఎలా నిలబడాలి అని చూస్తామో సినీరంగంలో ప్రవేశించిన తొలిదశలో అక్కడ నిలదొక్కుకొని విజయం సాధించేందుకు కఠోరశ్రమ చేయాల్సి ఉంటుందని ప్రముఖ సినీనటుడు కైకాల సత్యనారాయణ అన్నారు. తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శుక్రవారం రాత్రి మహానటి సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో కైకాల సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధానిలో తనను సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. నాటితరం నటులందరూ కళకే ప్రాధాన్యం ఇచ్చే వారిమని ప్రస్తుతం అందుకు విరుద్ధంగా ఉందన్నారు. యువత తాము ఏరంగంలో స్థిరపడాలన్నా ముందుగా గట్టి సంకల్పం ఉండాలని సూచించారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కృష్ణా జిల్లా నుంచి సినీరంగానికి వెళ్లిన కైకాల తన అసమాన నటనా ప్రదర్శనతో నటునిగా 'నవరసనటనా సార్వభౌముని'గా ప్రసిద్ధి చెందారన్నారు. 800సినిమాలలో విభిన్న పాత్రలలో తెలుగు ప్రేక్షకులను రంజింపజేసిన మహానటునికి కేంద్ర



ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

ప్రభుత్వం పద్మ పురస్కారం ఇవ్వకపోవడం విచారించాల్సిన విషయమన్నారు. రాష్ట్ర గృహనిర్మాణసంస్థ అధ్యక్షులు వర్లరామయ్య మాట్లాడుతూ రెండుదశాబ్దాల క్రిందటే కైకాలకు పద్మ పురస్కారం ఇవ్వాల్సి ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. జడ్పీ అధ్యక్షురాలు గద్దె అనురాధ మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో కైకాల పుట్టడం జిల్లావాసుల అదృష్టమన్నారు. సభకు అధ్యక్షత వహించిన పద్మశ్రీ తుర్లపాటి కుటుంబరావు మాట్లాడుతూ కృష్ణా జిల్లా నుంచి సినీరంగంలో ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్వీరంగారావు, కైకాల సత్యనారాయణ మహానటులుగా ప్రసిద్ధిగాంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐలాపురం వెంకయ్య, శాసనమండలి మాజీ అధ్యక్షులు చక్రపాణి, కార్పొరేటర్ పుణ్యశీల, నిర్వాహకులు పరచూరి విజయలక్ష్మి, ప్రభల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు :** పద్మశ్రీ హేమంత్ శిష్యబృందం, ఘంటసాల పవన్‌కుమార్ శిష్యబృందాల నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. పలువురు గాయనీగాయకులు పాటలు రంజింపజేశాయి.



చిన్నారుల విన్యాసం

# పురస్కారాలు బాధ్యతను పెంచుతాయి

## సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ

**విజయవాడ కల్చరల్:** పురస్కారాలు నటీనటుల బాధ్యతను మరింత పెంచుతాయని సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ఏపీ భాషా సాంస్కృతిక శాఖ, మహానటి సావిత్రి సాహిత్య సాంస్కృతిక కేంద్రం సంస్థలు సంయుక్తంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శుక్రవారం కై కాల సత్యనారాయణకు ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా కై కాల మాట్లాడుతూ.. నటనను తపస్సులా భావించాలన్నారు. ఈ సందర్భంగా దివంగత ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ.. కృష్ణా జిల్లా కళాకారులకు పుట్టినిల్లన్నారు. జిల్లాకు చెందిన ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి నటులు తెలుగు సినిమా వైభవాన్ని పెంచారని కొనియాడారు. మహానటి సావిత్రి కళాపీఠం వ్యవస్థాపకురాలు పి.విజయలక్ష్మి మాట్లాడుతూ.. సత్యనారాయణకు తెలుగు ప్రజలు బ్రహ్మరథం పట్టినా, ప్రభుత్వం మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డుల విషయంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సావిత్రి కళాపీఠం గౌరవ అధ్యక్షుడు ప్రభల శ్రీనివాస్, శాసనమండలి మాజీ చైర్మన్ డాక్టర్ చక్రపాణి, కృష్ణా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య, వైఎస్సార్‌సీపీ నేత పుణ్యశీల తదితరులు పాల్గొన్నారు. పద్మశ్రీ హేమంత్ బృందం నృత్య ప్రదర్శన చేశారు.



నటుడు సత్యనారాయణను సత్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్, చక్రపాణి, తుర్లపాటి కుటుంబరావు, సావిత్రి కళాపీఠం సభ్యులు

### సత్కారానికి మంత్రులు డుమ్మా

దివంగత ఎన్టీఆర్‌కు అత్యంత ఆత్మీయుడైన సత్యనారాయణ సత్కార కార్యక్రమంలో పాల్గొంటామని మంత్రులు, ముఖ్యమంత్రి సహచరులు నిర్వాహకులకు హామీ ఇచ్చారు. చివరి నిమిషందాకా వస్తామని చెబుతూనే ఉన్నారు. సత్యనారాయణ టీడీపీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరైనందున మంత్రులంతా వస్తారని అభిమానులు సైతం ఆశించారు. అయితే మంత్రులెవరూ రాకుండానే సత్కారం ముగిసింది.

## ఎన్టీఆర్ సన్నిహితులను టీడీపీ పక్కన పెట్టేసింది

సీనియర్ ఎన్టీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవారిని తెలుగుదేశం పార్టీ పక్కన పెట్టేసిందని సినీ నటుడు, టీడీపీ వ్యవస్థాపక సభ్యుడు కై కాల సత్యనారాయణ చెప్పారు. విజయవాడ వచ్చిన ఆయన సాక్షితో మాట్లాడారు. పార్టీ వ్యవస్థాపక సభ్యుడినైన తనను సలహాల కోసం టీడీపీ ప్రభుత్వం ఏనాడూ సంప్రదించలేదన్నారు. టీడీపీ ప్రారంభం నుంచి ఎన్టీఆర్‌తో కలసి తిరిగానని, ఎమ్మెల్యేగా టికెట్ ఇవ్వడానికి అన్నగారు ప్రయత్నం చేశారని చెప్పారు. అయితే విధి అనుకూలించక అది సాధ్యం కాలేదన్నారు. ఆ తర్వాత మచిలీపట్నం నుంచి ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచానని తెలిపారు. సీనియర్ ఎన్టీఆర్ తనను నమ్ముకున్నవాళ్లకి ఏదోఒకటి చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ చివరి రోజుల్లో తనతో మాట్లాడుతూ.. 'తమ్ముడూ అందరికీ అన్నీ చేశాను. నీ విషయంలో మాత్రమే ఏమీ చేయలేకపోయాను.. నిన్ను త్వరలో రాజ్యసభకు నామినేట్ చేస్తాను' అని చెప్పారని, దురదృష్టంకొద్దీ కొద్దిరోజులకే రామారావు దివంగతులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

సాక్షి Sat, 07 October 2017
epaper.sakshi.com//c/22722723

# కైకాలకు కౌతవరం గ్రామస్థుల సత్కారం



కైకాల సత్యనారాయణ ఆత్మీయ సత్కారంలో పాల్గొన్న కౌతవరం గ్రామస్థులు

**గుడ్లవల్లేరు** : విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో ఇటీవల నవరస నటనా సార్వభౌమ కైకాల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కైకాల సత్యనారాయణ స్వగ్రామం కౌతవరం గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామ తరఫున కైకాల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాల ఉత్పత్తిదారుల డైరెక్టర్ విబికెబి సుబ్బారావు, కానూరి రాజేంద్రప్రసాద్ (ప్రేమ్‌సాయి గురూజీ), గ్రామ సర్పంచ్ పడమటి సుజాత, కొండాలమ్మ తల్లి ఆలయ మాజీ ఛైర్మన్ రాంబాబు, మన్నెం రాంబాబు, గౌతేమశ్వర స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ తూము కుటుం బరావు, తాళ్ళూరి హరగోపాల్, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 08 October 2017
epaper.andhrajyothy.com//c/22753714



ఎంపికైన విద్యార్థులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలకు ఎంపికైనట్లు జిల్లా ఆర్చరీ సంఘ అనుబంధ కమిటీ కోశాధికారి బాడిగ నాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ ఓల్గా ఆర్చరీ అకాడమీలో గురువారం జరిగిన ఎంపికలో 17 ఏళ్ల బాలుర విభాగంలో మున్నబాబు, బాడిగ చైతన్య, చిన్నమనాయుడు, అజయ్‌కుమార్, నాగసాయి, బాలికల విభాగంలో జ్యేష్ఠకుమారి, వాసంతి, 14 ఏళ్లలోపు బాలుర విభాగంలో సాయివెంకట్, అనులు ఎంపికయ్యారు. వీరు 8, 9,10 తేదిల్లో ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు.

# దూరం పెట్టేశారు!

- పీహెచ్‌సీలో జరగని ప్రసవాలు
- ఇరుకుగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రంలోనే నిర్వహణ
- గర్భిణులు, బాలింతల అవస్థలు

**దశాబ్దాల ఎదురుచూపుల తర్వాత సుమారు ₹ 50 వ్యయంతో ఆ పీహెచ్‌సీని నిర్మించారు. అందులో ప్రసవాల కోసం లేబర్‌రూం.. అనంతరం బాలింతలు ఉండేందుకు విశాలమైన గదిని నిర్మించారు. కానీ మూడేళ్లు గడుస్తున్నా లేబర్‌రూంను తెరవలేదు, అందులో కాన్పు చేయలేదు. ఎప్పటిలానే ఇరుకు ఆరోగ్య ఉపకేంద్రంలోనే కాన్పులు చేస్తున్నారు. సాధారణ వైద్యం మాత్రం అందిస్తున్నారు. ఇదీ మండలంలోని కౌతవరం పీహెచ్‌సీ దుస్థితి.**

– న్యూస్‌టుడే, కౌతవరం (గుడ్లవల్లేరు)



₹ 50 లక్షలతో నిర్మించిన కౌతవరం పీహెచ్‌సీ



వినియోగంలోకి రాని గది

**మం**డలంలోని కౌతవరంలో నాటి ఎంపీ, సినీనటుడు కైకాల సత్యనారాయణ కృషితో మెటర్నటీ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అనంతరం దాన్ని పీహెచ్‌సీగా స్థాయి పెంచారు. ఇరుకు భవనంలోనే పీహెచ్‌సీని ఏర్పాటు చేయడంతో వసతులు లేక వైద్యసిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో నూతన పీహెచ్‌సీ నిర్మాణానికి ₹ 50 లక్షలు మంజూరయ్యాయి. దీంతో 100 దూరంలో మరో ఆసుపత్రిని నిర్మించారు. 2011లో చేవేంద్ర రోడ్డులో వడ్లమూడి వరప్రసాద్-విశాలాక్షి దంపతులు స్థలాన్ని వితరణగా ఇవ్వడంతో నిర్మాణం పూర్తి చేశారు. 2015 జనవరి 25న ఈ కొత్త పీహెచ్‌సీని ప్రారంభించారు. పాత పీహెచ్‌సీని ఆరోగ్య ఉపకేంద్రంగా మార్చారు.



ఆరోగ్యఉప కేంద్రంలో సామగ్రి నిల్వ చేసిన గదిలోనే బాలింత, బంధువులు

★ నాటి నుంచి ఆ పీహెచ్‌సీలోని లేబర్‌రూం(కాన్పుల గది)ను ఇప్పటి వరకు తెరవలేదు. మూడేళ్లుగా కాన్పులన్నీ పీహెచ్‌సీలో కాక ఆరోగ్య ఉపకేంద్రంలోనే నిర్వహిస్తున్నారు. ఇరుకు గదుల్లోనే బాలింతలు, చిన్నారులు, వారి బంధువులు అవస్థలు పడుతున్నారు. దీనిపై గత, ప్రస్తుత వైద్యఅధికారి సిబ్బంది మాత్రం ఆసుపత్రి ఊరికి దూరంగా ఉందని, అందుకే పీహెచ్‌సీలో కాక ఆరోగ్యఉపకేంద్రంలో కాన్పులు చేస్తున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పీహెచ్‌సీ భవనాన్ని సద్వినియోగం చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఆదివారం 8 అక్టోబరు 2017

# పీహెచ్‌సీలోనే ప్రసవాలు జరపాలి

ఈనాడు కథనానికి స్పందన

**కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** వర్షాకాలం ముగిసిన వెంటనే ఆరోగ్య ఉప కేంద్రంలో కాకుండా పీహెచ్‌సీల్లోనే ప్రసవాలు జరపాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి టీవీఎన్ శాస్త్రి ఆదేశించారు. ఆయన శనివారం కౌతవరం పీహెచ్‌సీ, ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించారు. పీహెచ్‌సీ భవనాన్ని ₹ 48 లక్షలతో మూడేళ్ల క్రితం నిర్మించినా అందులో ప్రసవాలు జరపడం లేదని, ఆరోగ్య ఉప కేంద్రంగా మార్చిన పాత పీహెచ్‌సీలోనే నిర్వహిస్తున్నారని, దీనివల్ల బాలింతలు, బంధువులు ఇబ్బందులు పడుతున్నారంటూ శనివారం 'ఈనాడు'లో 'దూరం పెట్టేశారు...పీహెచ్‌సీలో జరగని ప్రసవాలు' పేరిట ప్రచురించిన కథనంపై ఆయన స్పందించి పైవిధంగా ఆదేశించారు.



మధుమేహ వ్యాధిగ్రస్తులకు
మొక్కలు అందజేస్తున్న ప్రేమ్‌సాయి గురూజి

# షుగర్ వ్యాధి నివారణకు మొక్కల పంపిణీ

**గుడ్లవల్లేరు** : గుడ్లవల్లేరులో డాక్టర్ సిఎల్ వెంకట్రావు జన్మభూమి మెడికల్ సెంటర్‌లో కౌతవరం ఓంసాయి ట్రస్టు ఆధ్వర్యంలో షుగరువ్యాధి నివారణకు మొక్కలు పంపిణీ చేశారు. ఓంసాయి ట్రస్టు నిర్వాహకులు ప్రేమ్‌సాయి గురూజి(కెఆర్‌పి) షుగరు వ్యాధి నివారణ ఇన్సూలిన్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ చిలుకూరి హరిహరన్, బాషా, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 09 October 2017
epaper.andhrajyothy.com//c/22773895

# ఉపాధ్యాయునికి పురస్కారం

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గద్దె వెంకటనళినిమోహన్ అవార్డీ టీచర్స్ అసోసియేషన్(ఆటా) పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. భద్రాచలం(తెలంగాణ) కేంద్రంగా పని చేసే ఆటా ఏటా ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేస్తుంది. ఈ క్రమంలో ఈ ఏడాది నళినిమోహన్‌ను ఎంపిక చేశారు. ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన కార్యక్రమంలో నళినిమోహన్-శశికళ ఉపాధ్యాయ దంపతులకు ఈ పురస్కారాన్ని ఆటా జాతీయ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు, తాళ్లూరి పంచాక్షరయ్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పంచాక్షరయ్య, మాగంటి సూర్యం, పాకాల దుర్గాప్రసాద్ తదితరులు అందజేసి సత్కరించారు.



పురస్కారం అందుకుంటున్న నళినీమోహన్-శశికళ దంపతులు

శుక్రవారం 13 అక్టోబరు 2017

# కౌతవరంలో ₹ 1.20 కోట్లతో అభివృద్ధి

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే

**మం**డలంలోని మేజర్ పంచాయతీల్లో రెండోదైన కౌతవరంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ప్రధాన గ్రామం, శివార్లలో ఒకేసారి 28 అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నారు. వివిధ రకాల నిధులు ₹ 1.20 కోట్లతో పనులు నిర్వహిస్తున్నారు.

★ రాష్ట్ర అభివృద్ధి నిధులు(ఎస్‌టీఎఫ్) ₹ 50 లక్షలు విడుదల కావడంతో 8 రహదారులను అభివృద్ధి చేస్తున్నారు. గ్రంథాలయం వీధి, కైకాల వీధి, శ్మశానం వీధిలతో పాటు ఓసీల ప్రాంతంలో నాలుగు సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారు.

★ జడ్పీ ఎస్టీ విభాగం నిధులు ₹ 10 లక్షలతో రెండు ఎస్టీ కాలనీల్లో రెండు సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారు.



ఎస్సీవాడలోని రహదారి నిర్మాణానికి తోలిన కంకర

★ 70 శాతం ఉపాధి నిధులు, 30 శాతం స్థానిక సంస్థల నిధుల పథకం కింద 14వ ఆర్థిక సంఘం నిధులను జత చేయడంతో మొత్తం ₹ 60 లక్షలు మంజూరయ్యాయి. వీటితో 18 రహదారుల అభివృద్ధి చేపట్టారు. శివార్లు పద్మాలపాలెం, బలరామపురం, చిన ఎస్సీవాడల్లో ఒక్కొక్కటి వంతున, సీతపేటలో 2, పసుబొట్లపాలెంలో 2, పెద ఎస్సీవాడలో 4 వంతున రోడ్లను సిమెంట్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నారు. నవంబరు మొదటివారం నాటికి మొత్తం రహదారుల నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేస్తామని తెదేపా నేతలు వల్లభనేని బాబూరావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరిలు వెల్లడించారు.



సిమెంట్ రోడ్ల నిర్మాణంలో కార్మికులు

# తెదేపా ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శిగా భూపతి



**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని కౌతవరం మాజీ సర్పంచి భూపతి సహదేవుడు తెదేపా జిల్లా ఎస్సీసెల్ విభాగం కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు బచ్చుల అర్జునుడు ఆయనకు వర్తమానం పంపారు.

మంగళవారం 17 అక్టోబరు 2017

# అంతరాష్ట్ర హాకీ పోటీలకు ఎంపిక

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని బి. నాగలక్ష్మి అంతరాష్ట్ర హాకీ పోటీల రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. ఇటీవల నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. నవంబరులో ఉత్తరప్రదేశ్ లోని ఘజియాబాద్‌లో జరగనున్న జాతీయ స్థాయి అండర్- 17 పోటీల్లో ఆమె పాల్గొంటుందని హెచ్‌ఎం విజయకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



ఎంపికైన విద్యార్థినితో హెచ్‌ఎం విజయకుమారి


రాష్ట్రస్థాయి బాక్సింగ్‌లో మెడల్స్ సాధించిన మా క్రీడాకారుల
వారికి ఇవే మా శుభాకాంక్షలు
పామర్తి అనూష
షేక్ షకీలా
బొల్లా నాగలక్ష్మి
యార్లగడ్డ సర్వేశ్వరరావు
N నాగ ఫణికుమా
చిన్నం అయ్యప్ప
రియాజ్ బేగ్

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**కౌతవరం(గుడ్లవల్లేరు) :** మండలంలోని కౌతవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు నవంబరు 10న ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సనకా వంశీకృష్ణ, యార్లగడ్డ సర్వేశ్వరరావు, విన్నకోట కార్తీక్, చిన్నం అయ్యప్ప, పామర్తి అనూష, కొరకాని దుర్గాభవాని, షేక్ షకీలాబేగం తదితరులను అభినందించారు. క్రీడాకారులను పూలమాలలతో సత్కరించి పతకాలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి, జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, ఎంపీపీ కొసరాజు విజయభారతి, సర్పంచి పడమట సుజాత, హెచ్ఎం విజయకుమారి, సంఘమిత్ర నిర్వాహకులు శివశంకర్, అలీం, కిశోర్, భాను, నాని తదితరులు పాల్గొన్నారు.



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే:** మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు పల్లపుప్రాంతాలు, అంతర్గత రహదారులు జలమయమయ్యాయి. కౌతవరం, వేమవరం, వడ్లమన్నాడు, అంగలూరు తదితర గ్రామాల రోడ్ల పక్కన వరి పొలాలు నేలవాలాయి. దీనిపై ఏవో రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత గాలి, వర్షాలతో వరి పొలాలకు ఎలాంటి నష్టం లేదన్నారు.





శుక్రవారం 27 అక్టోబరు 2017

# పూర్వ విద్యార్థి సంఘాల సేవలు ప్రశంసనీయం

**కొత్తవరం(గుడ్లవల్లేరు):** మండలంలోని కొత్తవరం జడ్పీ హైస్కూల్‌లో 1985-86 పదో తరగతి విద్యార్థి సంఘం 'సంఘమిత్ర' పేరిట గత రెండేళ్లుగా అభివృద్ధి, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో గురువారం హైస్కూల్‌లో ₹ 70 వేల వ్యయంతో 121 పెద్ద మొక్కలను నాటి వాటికి ట్రీ గార్డులను ఏర్పాటు చేశారు. జడ్పీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి, జిల్లా పాలసమితి డైరెక్టర్ వల్లభనేని బాబూరావు, ఎంపీపీ కొసరాజు విజయభారతి, సర్పంచి పడమట సుజాత, నిర్వాహకులు మత్తి శివశంకర్, షేక్ అలీం పాల్గొన్నారు.



**మొక్కలు నాటుతున్న సంఘమిత్ర నిర్వాహకులు అలీం**






సంఘమిత్ర స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్




పాఠశాల సముదాయ భవనము











గురువారం 26 అక్టోబరు 2017

# మధ్యాహ్న భోజన కంచాల అందజేత

**కౌతవరం(గుడ్లవల్లేరు):** మండలంలోని కౌతవరం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దివంగత పిప్పళ్ల హరీష్ జ్ఞాపకార్థం సోదరుడు గోపి వితరణతో 30 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన కంచాలను బుధవారం అందజేశారు. బాడిగ నాని, హెచ్ఎం మాధవరావు, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంలో చిన్నారి ప్రతిభ



స్పీకర్ కోడెల శివప్రసాద్‌తో దేవీయశశ్రీ, తల్లితండ్రులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మండలంలోని కౌతవరం గ్రామానికి చెందిన చిన్నారి రాష్ట్ర స్థాయి కూచిపూడి నృత్యపోటీల్లో బహుమతి సాధించింది. సాంకేతిక అధ్యాపకుడైన పాపిశెట్టి గణేశ్-సుమలత దంపతుల కుమార్తె దేవీయశశ్రీ జూనియర్ కేటగిరిలో రాష్ట్ర పర్యాటక శాఖ నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శనలో ప్రతిభ చూపి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ మేరకు మంగళవారం రాత్రి విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో సభాపతి కోడెల శివ ప్రసాదరావు, పర్యాటకశాఖ ఛైర్మన్ జయరామిరెడ్డి, కార్యదర్శి ముఖేశ్‌కుమార్‌మీనాల నుంచి బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికలను అందుకుంది. సంక్రాంతి సంబరాల పోటీల్లోనూ చిన్నారి జిల్లాస్థాయి బహుమతులను సాధించింది.